మహాభారతం ఉద్యోగ పర్వములో శ్రీకృష్ణ కర్ణ సంభాషణము

కరణం రామకుమార్

మహాభారతం ఉద్యోగ పర్వములో శ్రీకృష్ణ రాయబారం ఒక మహత్తర ఘటన. భగవాన్ వ్యాసులవారి చిత్రీకరణ అద్భుతం. పన్నెండు సంవత్సరాల అరణ్యవాసం, ఒక్క సంవత్సరం అజ్ఞాతవాసం ముగించుకుని వచ్చిన పాండవులు, శ్రీకృష్ణుణ్ణి తమ రాయబారిగా హస్తినాపురానికి వెళ్ళి వారికి న్యాయపరంగా రావలసిన రాజ్యభాగం తిరిగి వారికివ్వాలని ధృతరాష్ట్ర మహారాజుకు సూచించమని ప్రార్థిస్తారు. శ్రీకృష్ణుని ద్వారా పాండవులు పంపిన సందేశాన్ని, భీష్మ, ద్రోణ, విదుర, వ్యాసమహర్షి, మరెందరో మహానుభావుల సలహాలను త్రోసిరాజని యుద్ధం వైపుకే దుర్యోధనాదులు మొగ్గు చూపుతారు. ఆవిధంగా శ్రీకృష్ణుడు శాంతికోసం చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కాగా, తిరుగు ప్రయాణంలో కర్ణుణ్ణి తనతో కొంచెం దూరం తీసుకువెళ్తాడు.

ఆ సమయంలో శ్రీకృష్ణుడు, అందరూ అనుకుంటున్నట్లుగా కర్ణుడు రాధేయుడు కాదని కౌంతేయులలో అగ్రజుడని, ధర్మరాజు కంటే పెద్దవాడని తెలియచేస్తాడు. పాండవుల పక్షంలో చేరినట్లైతే, కురు సామ్రాజ్యాధిపత్యము తనకు హక్కు భుక్తముగా దక్కగలదనికూడా చెబుతాడు. చివరగా సామ్రాజ్యాధిపత్యాభిషేక ముహూర్త సన్నివేశాన్ని ఇలా వివరిస్తాడు

राजन्या राजकन्याश्चाप्यानयन्त्वभिषेचनम्
षष्टे च त्वां तथा काले द्रौपद्युपगमिष्यति
(రాజన్యా రాజకన్యాశ్చాప్యానయంత్వభిషేచనమ్
షష్టే చ త్వాం తథా కాలే ద్రౌపద్యుపగమిష్యతి)

పై సంస్కృత శ్లోకాన్ని నేను అంతర్జాలంలో **Maharishi University of management, Vedic Literature collection website** లో పొందుపరిచిన మహాభారతం ఉద్యోగపర్వం నుంచి సేకరించినాను.

Srikrishna speaks to Karna in Udyoga Parvam of Mahabharatam

Karanam Ramakumar

In Udyoga Parvam of Mahabharatam, Srikrishna goes to Hastinapura as representative of Pandavas, who, after thirteen years of vanavasam, wanted that Dhritarashtra part their share of kingdom back to them. All the persuasions of Srikrishna come to nought. One his return journey, Srikrishna urges Karna to accompany him for a while.

Srikrishna reveals to Karna that he is not Radheya but the eldest of kaunteyas, in fact elder to Yudhistir also. What follows is a beautiful exposition of Srikrishna's entreaties to Karna soliciting his return to Pandava clan and accept his rightful place to become emperor of Kuru dynasty.

There is one dialogue of Srikrishna unto Karna that attracted extensive discussion and debate among the scholars. Towards the end of his entreaties, Srikrishna says to Karna:

राजन्या राजकन्याश्चाप्यानयन्त्वभिषेचनम्
षष्टे च त्वां तथा काले द्रौपद्युपगमिष्यति

The above text is taken from Maharishi Mahesh Yogi's website (Maharishi university of management, Vedic literature collection).

With a view to having as authentic Sanskrit text as possible, I accessed different editions of Mahabharata published previously. These include

1. Mahabharata with Bhavadipa commentary of Nilakantha, published by Gopal Narayan and Co., Bombay, 1901. According to the publishers this

నా పరిధిలో పై శ్లోకానికి ఇతర పాఠాంతరాలు ఏవైనా ఉన్నాయేమోనని ఈ క్రింది సంస్కృత గ్రంధాలు కూడా అంతర్జాలం ద్వారా అందుబాటులోకి తీసుకున్నాను.

1. మహాభారతం సంశోధితం- నీలకంఠ భావదీప వ్యాఖ్యాన సహితం. 1901 లో బొంబాయి స్థిత గోపాల నారాయణ ద్వారా ప్రచురితం. ప్రచురణకర్తల ప్రకారం ఈ గ్రంధం క్రీ.శ. 17 వ శతాబ్దానిది. తరువాతి కాలంలో పలువురు వ్యాఖ్యానకారులు ఈ గ్రంధాన్ని ఆధారంగా తీసుకున్నారు.
2. శ్రీమన్మహాభారతం- దక్షిణ భారతదేశంలో లభ్యమైన సంపుటాల ఆధారంగా కృష్ణాచార్య సంకలనం, 1914లో బొంబాయి స్థిత నిర్ణయసాగర్ ముద్రాశాలలో ముద్రితం.
3. మహాభారతం- సుబ్రహ్మణ్య శాస్త్రి గారిచే సంకలనం, 1931-1933 ప్రాంతాలలో మద్రాసులో వావిళ్ళ రామశాస్త్రుల ద్వారా ప్రచురితం.
4. మహాభారతం- విమర్శన సంపుటం. పలువురిచే సంకలితం, పూనాలోని భండార్కర్ ప్రాచ్య పరిశోధన కేంద్రం ద్వారా ప్రచురితం

అదనంగా మన కవిత్రయ ఆంధ్ర మహాభారతం నాలుగు సంగ్రహాలను (వావిళ్ళ వారు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, ఉస్మానియా విశ్వ విద్యాలయం ముద్రితాలు), తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణం (ఈ గ్రంధం నా సోదరుడు సంపత్కుమారుడి దగ్గర ఉంది) సహాయం కూడా తీసుకున్నాను.

ఇంకా ప్రతాప చంద్ర రాయ్ మహాభారతం ఆంగ్లానువాదం **The Mahabharata KRISHNA-DWAIPAYANA VYASA, ORIENTAL PUBLISHING CO., 11D, ARPULI LANE, CALCUTTA** కూడా పర్యావలోకనం చేసాను. ఈ ఆంగ్లానువాదం **Kisari Mohan Ganguli** చేసిన ఇంకో అనువాదానికి చాలా దగ్గరగా ఉంది.

పలువురు పండితోత్తములు మహాభారతం పై మన తెలుగులో చేసిన వ్యాఖ్యానములు వినుట అదృష్టం కలిగింది.

కొన్ని ప్రచురణల్లో రెండో పాదంలో అతి చిన్న పాఠాంతరంతో పై శ్లోకం కనుపిస్తుంది.

edition is dated to 17th century. Subsequent editions of Mahabharata both from North and South India did refer to this edition.

2. Sriman Mahabharatam, a new edition, mainly based on the Southern Indian Texts, with footnotes and readings, published by T.R. Krishnacharya, proprietor, Madhva Vilas Book Depot, Kumbakonam, printed by R.V. Shedge for the proprietor at the Nirnayasagar Press, 28 Kolbhat Lane, Bombay (1914)
3. The Mahabharata (Southern Recension), critically edited by P.P.S. Sastri, B.A. (Oxon), M.A., published by Vavilla Ramaswamy Sastrulu and Sons, Madras (1931-1933).
4. Critical Edition of Mahabharata: Electronic text of Mahabharata (Critical Edition) available from Dr. Muneo Tokunaga and Bhandarkar Oriental Research Institute (BORI) and Dr. John Smith

In addition to the above texts, I also accessed 4 editions of Andhra Mahabharatam: published by Vavilla Ramaswamy pantulu and Sons, Andhra Pradesh Sahitya Academy, Osmania University, and Tirumala Tirupati Devastanamulu (this one through discussion with my brother Sampath Kumar).

Further, I referred to The Mahabharata KRISHNA-DWAIPAYANA VYASA: VOL IV: VIRATA and UDYOGA PARVA, Translated into English prose from the original Sanskrit Text By PRATAP CHANDRA ROY, C. I. E., ORIENTAL PUBLISHING CO., 11D, ARPULI LANE, CALCUTTA-12 and Published by Dhirendra Nath Bote, 38A, Motijheel Avenue, Calcutta-28. This book is very similar to another book The Mahabharata of Krishna-Dwaipayana Vyasa, Translated into English

राजन्या राजकन्याश्चाप्यानयन्त्वभिषेचनम् ।
षष्टे त्वां च तथा काले द्रौपद्युपगमिष्यति ।।

మహాభారతంలో ఏపర్వములోనూ శ్రీకృష్ణునికి కర్ణ జన్మ రహస్యం ఎప్పుడు, ఎలా, ఎవరి ద్వారా తెలిసిందో నాకగవతం కాలేదు. ద్రౌపది స్వయంవర సమయంలో విచ్చేసిన ప్రముఖుల సమూహంలో శ్రీకృష్ణుడు బ్రాహ్మణ వేష ధారులు పాండవులను గుర్తించి సంతోషంగా బలరామునికి తెలుపుతాడు. ద్రౌపదిని గెలుచుకున్న తరువాత పాండవులు బస చేసిన కుమ్మరి ఇంట్లో శ్రీకృష్ణ, పాండవ సమాగమం జరుగుతుంది. అక్కడ శ్రీకృష్ణుడు కుంతికి, ధర్మరాజుకు నమస్కరిస్తాడు. ఆ ప్రకారంగా శ్రీకృష్ణుడు ధర్మరాజు కంటే చిన్నవాడని అవగతమౌతుంది. శ్రీకృష్ణుడు పరమాత్ముడు కనుక అన్నీ తెలుసు. శ్రీకృష్ణుని సలహాను వినమ్రంగానే తిరస్కరిస్తూ, తన జన్మ వృత్తాంతం తనకు ముందే తెలుసునని కర్ణుడు అంటాడు.

వ్యాసులవారు, శ్రీకృష్ణుని ముఖతః పై శ్లోకాన్ని ఏ ఉద్దేశ్యముతో చెప్పించారో నాకగవతం కాలేదు. కానీ పలు పండితులు భారతదేశం నలుమూలలనుంచీ వివిధ వ్యాఖ్యానాలు చేసారు. ముఖ్యముగా శ్లోకం రెండవ పాదానికి వివిధ వ్యాఖ్యానాలు వచ్చాయి. ద్రౌపది పూర్వజన్మలో చేసిన తపఃఫలంగా సదాశివుడిచ్చిన వరంగా పంచపాండవుల సతి యని మనందరమెరుగుదుము. పై శ్లోకం రెండో పాదంలో షష్టే మరియు తథా కాలే పదాలకు విభిన్నంగా వివరణలు ఇవ్వడం జరిగింది. ఉదాహరణకు, కీసరి మోహన గంగూలి తన ఆంగ్లానువాదంలో రెండో పాదాన్ని

During the sixth period, Draupadi also will come to thee (as a wife) గా అనువదించారు. షష్టే, తథా కాలే ఆరో కాలం అయినాయి. ఇంకో వివాదాస్పద అనువాదం ద్రౌపది కర్ణున్ని భర్తగా స్వీకరిస్తుందని. ఈ అనువాదం రెండు సందేహాలకు దారి తీస్తుంది- (1) ఆరో కాలం అంటే ఏమైనా ముహూర్తమా?, (2) శ్రీకృష్ణుడు కర్ణునితో ద్రౌపది ఆరవ భర్తగా కర్ణుని స్వీకరిస్తుందని ఎలా చెప్పగలిగాడు?.

(as a wife) పదాలను కుండలాలో చూపించడం ద్వారా

Prose from the Original Sanskrit Text by Kisari Mohan Ganguli [1883-1896].

Besides, I had the fortune of listening to many erudite scholars who delivered their *pravachanas* in Telugu.

The text from BORI edition is same as that of Maharishi University of management. In the remaining Sanskrit editions, there is a minor variation in the second line as compared to the Maharishi's text.

राजन्या राजकन्याश्चाप्यानयन्त्वभिषेचनम् ।
षष्टे त्वां च तथा काले द्रौपद्युपगमिष्यति ।।

I could not locate any previous reference in Mahabharatam to whether Srikrishna had prior knowledge of Karana's birth that he is the son of Kunti, Pandavas' mother. During *swayamvara* of Droupadi, Srikrishna recognises Pandavas sitting among Brahmins incognito and points out to Balarama. But the first meeting between Srikrishna and Pandavas takes place immediately after Arjuna wins over Droupadi (Krishna, daughter of Drupada) when Srikrishna goes to the place where Pandavas are staying. He pays respects to Kunti and Yudhishtir. We infer from this that Srikrishna is younger to Yudhishtir. Obviously he has to be younger than Karna. Srikrishna being God Almighty, we take it that He knows everything.

Divergent interpretations have been put forward to explain the “real meaning” of the text in line 2 of the above sloka.

The main reason stems from the fact that King Drupada's daughter Krishna is married to Pandavas who are 5 in number. The words “**षष्टे**", and " **तथा काले**" have been interpreted differently by different scholars. For example, Kisari Mohana Ganguli and Pratap Chandra

గంగూలి, రాయ్ ల సందింగ్ధావస్థ మనకర్థమౌతుంది. కవిబ్రహ్మ తిక్కనగారు మన ఆంధ్రదేశంలో ఆ కాలంలో ఆచారం ప్రకారం **"***పాంచాల రాజపుత్రియు సముచితముగ నిన్నుపొందు నారవ వరుసన్***"** అని అనువదించినారు. తిక్కనగారు, స్పష్టంగా పాంచాల రాజ తనయ (ద్రౌపది) కర్ణుణ్ణి తన ఆరవ భర్తగా స్వీకరిస్తుందని చెప్పకుండా బావగారుగా వరుస కలిపారు. పాండవోద్యోగ విజయాల కర్తలు తిరుపతి వేంకట కవులు **"***నిన్నాసతి పెండ్లియాడు నారవ భర్తగ సూర్య నందనా***"** అని చెప్పేసారు. పెక్కురు బుధ జనుల చర్చలలో బ్రహ్మర్షి మల్లాది చంద్రశేఖర శాస్త్రి గారి వివరణ కూడా విన్నాను. శాస్త్రి గారు తన ప్రవచనాలలో పై శ్లోకానికి ముహూర్త శాస్త్రమాధారంగా షష్టే, తథా కాలే లను వివరించారు. సూర్యోదయ, సూర్యాస్తమయ మధ్యసమయాన్ని ఎనిమిది భాగాలుగా విభజించి, ఆరో భాగ సమయం పట్టాభిషేక ముహూర్తంగా తీసుకుంటారట. ఆ ముహూర్త సమయం (ఆరో భాగం)లో ద్రౌపది నిన్ను (కర్ణుణ్ణి) చేరవస్తుందని శాస్త్రుల వారి వ్యాఖ్యానం. ఆరవ భర్త విషయం ఈ విధంగా దాటవేయబడింది. గంగూలి (రాయ్) ఆంగ్లానువాదం **(as a wife)** ని మినహాయించితే శాస్త్రి గారి వివరణకు చాలా దగ్గరగా ఉంది. ఆంగ్లానువాదం, తిరుపతి వేంకట కవుల పాండవోద్యోగ విజయాలను వదిలేస్తే, షష్టే పదానికి ఆరవ భర్త మినహాయింపుగా వివరణ ఇవ్వడం జరిగింది. నాకు తోచిన వివరణ ఇవ్వడానికి ముందుగా ఒకసారి ద్రౌపది పూర్వ జన్మ వృత్తాంతం, ఐదుగురికి భార్య అవడానికి కారణం జ్ఞాపకానికి తెచ్చుకుందాము.		Roy in their translation say "*During the sixth period, droupadi also will come to thee (as a wife)*". "**षष्टे**", and " **तथा काले**" are translated as sixth period. But the most intriguing in this translation is "*droupadi also will come to thee (as a wife)".* Two questions crop up immediately: *What is this sixth period? And how could Srikrishna mentions that Droupadi become of wife of Karna? T*he very fact that the words "as a wife" are bracketed, shows the dilemma of the translators. *In Andhra Mahabharatam, Kavi Brahma* Tikkana Somayaji, taking into consideration the prevailing customs during his time that continue even to this day, translated the second line into Telugu as (roughly translated into English), "*you (Karna), being the eldest of Pandavas (who are husbands of Krishna), could also be considered to become her sixth husband*." Thus Tikkana invoked the prevailing tradition among Andhras to explain away the word "**षष्टे**". At the same time, note the subtle difference here. Tikkana did not say that Droupadi would marry Karna. His translation simply says he could be the sixth husband of Droupadi. During discussions with many people, I was apprised of another interpretation purportedly by Brahmasri Malladi Chandrasekhara sastry. Sastry garu apparently took recourse to astrological auspicious timings to avoid the interpretation of "**षष्टे**" as "6th husband". It seems after dividing the time interval between sunrise and sunset into eight parts, coronation of kings normally is carried out during the sixth part. Thus the word "**षष्टे**" became the astrological sixth period during which time coronation functions take place. "*During that sixth period, Droupadi reaches you.*" (May be the sixth period in the English translation is

రెండు సందర్భాలలో ద్రౌపది పూర్వజన్మ వృత్తాంతం ఆదిపర్వంలో ఉదహరింపబడినది. వ్యాసులవారే రెండు సందర్భాలలోనూ ఈవిషయం విశదీకరిస్తారు.

ఏకచక్రపురంనుంచి పాంచాలదేశానికి ద్రౌపది స్వయంవర వీక్షణానికి వెళ్ళుతున్నప్పుడు, మార్గ మధ్యంలో వ్యాసులవారు వచ్చి పాండవులనాశీర్వదించి, ద్రౌపది జన్మ వృత్తాంతం తెలుపుతారు.

శీలవతి, పవిత్రురాలయిన ఒక లలనామణి పత్యభిలాషియై తీవ్ర తపసు చేయగా పరమశివుడు ప్రసన్నంతో ప్రత్యక్షమై వరం వేడుకొనమనగా ఆయువతి కడు ఆతృతతో పతి పతి పతి పతి పతి పతి యని వరమడుగుతుంది. శంకర భగవానుడు అలాగేనని ఆశీర్వదిస్తూ వచ్చే జన్మలో తనకు ఐదుగురు భర్తలు లభించగరని వరమిస్తాడు. ఆ యువతియే ద్రుపద మహారాజుకు పుత్రికగా జన్మించిందని వ్యాసులవారు పాండవులకు చెప్పి ఆశీర్వదించి పంపుతారు.

మత్స్య యంత్రాన్ని భేదించి స్వయంవరంలో ద్రౌపదిని గెలుచుకున్న అర్జునునితో పాటు పాండవులనందరినీ ద్రుపద మహారాజు తనరాజభవనానికి ఆహ్వానిస్తాడు. అక్కడ యుధిష్టిరుడు ద్రుపదునితో తామైదుగురు పాండవులు ద్రౌపదిని వివాహం చేసుకుంటామని తెలియజేస్తాడు. ద్రుపదుని విషణ్ణ వదనంచూసి సాంత్వన వచనాలతో వ్యాస మహర్షులవారే మళ్ళా ద్రౌపది జన్మ వృత్తాంతం పునశ్చరిస్తారు. ఒక్క శంకరులవారివే కాకుండా మహావిష్ణువు ఆశీర్వచనాలు కూడా ద్రౌపదికున్నాయని, సంశయించక ద్రౌపదిని పంచ పాండవులకిచ్చి కళ్యాణం చేయించమని చెపుతారు.

ఇక్కడ ఒక విషయం గమనించాలి. వ్యాసులవారు మహాభారత కర్త కదా, ద్రౌపది ఐదుగురికే పత్ని అవుతుందని మహర్షులవారికి తెలుసుకదా, మరి శ్రీకృష్ణుల ముఖతః ద్రౌపది కర్ణుణ్ణి ఆరవ భర్తగా స్వీకరించ గలదని ఎలా చెప్పించారు. లేక ఈ వివరణ, విశ్లేషణ తరువాతి వ్యాఖ్యానకారులిచ్చినదా.

వ్యాస మహర్షులవారు భగవత్స్వరూపులు, ఉద్దండ పాండిత్య ప్రకర్షణులు. రచించిన ప్రతి ఉద్గ్రంధాలలో పాత్రల చిత్రీకరణం, దేశ, కాల, పాత్రోచిత చరిత్ర వర్ణన, సందర్భోచిత సంభాషణ విశదీకరణం, సంఘటనలను క్రమంగా నిబద్ధీకరించడం కేవలం మహర్షులవారికే సాధ్యము. అది అనితర సాధ్యము. రాబోయే

this astrological sixth period!)

Thus different scholars explained away the meaning of "**षष्ठे**". Before I give my own interpretation of the sloka, let us go back in Mahabharata and list out certain events such as Droupadi's past births and the reasons why Droupadi had to have only five husbands.

1. The first reference is from Sage Vyasa himself. When Pandavas decided to move to Panchala province ruled by King Drupada to be in time for Droupadi's swayamvaram, Vyasa maharshi meets with them and recounts the story of a pious and chaste woman who does penance for seeking a husband. Lord Sankara blesses her with five husbands in her next birth. Vyasa Maharshi mentions that that woman has taken birth as Droupadi. And he blesses the Pandavas.
2. Arjuna wins over Droupadi and the Pandavas are invited by King Drupada. There Yudhishtir informs him that all five would marry Droupadi. Again Vyasa maharshi convinces the king by saying that Droupadi is destined to have five husbands by recounting elaborately the past birth of Droupadi. He further tells the king that not only Lord Sankara but even Srimaha Vishnu blessed this.

Now naturally a question arises. How could Vyasa maharshi knowing very well that Droupadi should have only five husbands, propose through Srikrishna that she could have Karna as the sixth husband? Vyasa maharshi is a master story teller. In his entire magnum opus, he maintains immaculately the sequence of events depicting each character

యుద్ధమాపడానికి, జన్మ వృత్తాంతం కర్ణునకెరుక పరిచి, భావి కురు సామ్రాజ్య సార్వభౌమత్వం, ద్రౌపది ఆరవ భర్తృత్వం కర్ణుణ్ణి వశపరచుకోడానికి చేసిన ప్రయత్నమని ఊహకు అందరాని భావం. ఉద్యోగ పర్వంలో శ్రీకృష్ణ రాయబారం ఒక మహోజ్వల సన్నివేశం. అందుచేత పై శ్లోకంలో షష్టే పదానికి వివిధ వివరణాల ప్రయత్నం జరిగింది.

ఏ వివరణ గ్రాహ్యమో కాదో అనే చర్చల జోలికి పోకుండా ఇంకో వివరణ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను.

ముందుగా బుధజనులకు ఒక విన్నపము. నేనేమీ పండితుడనుకాను. మన ప్రాచీన గ్రంధాలను, పురాణాలు, ఇతిహాసాలను కూలంకుషంగా చదివి అర్థం చేసుకున్నానని కూడా చెప్పలేను. అతి ప్రాచీన భాష సంస్కృతాన్ని నేర్చుకున్నానని చెప్పే సాహసం కూడా లేదు. దేవ భాష అత్యద్భుతమైనది, ఎంతో పరిపక్వమైనది. సంక్షిప్తత, సరళత్వం, సులభ గ్రాహ్యత ఆ భాష విశేషము. అల్ప పదాలలో అనల్పార్థాలను నిక్షిప్తం చేయకలిగినది.

మనకందరికీ దాశరథి అంటే శ్రీరాముడని తెలుసు. దశరథుని కుమారుడు కనుక దాశరథి అయ్యాడు. దశరథునికి శ్రీరాముడే కాక భరతుడు, లక్ష్మణుడు, శత్రఘ్నుడు కూడా కుమారులే. వీళ్ళని కూడా మనం దాశరథి అని సంబోధించ వచ్చునా. వ్యుత్పత్తి అర్థం ప్రకారం దశరథుని కుమారులనందరినీ విడివిడిగా దాశరథి అని పిలువవచ్చని నా అభిప్రాయం. వాల్మీకులవారి నిర్దేశనో లేక తరతరాలుగా వ్యావహారికంగానో మనం దాశరథి అంటే శ్రీరాముడేనని చెప్పుకుంటూ వస్తున్నాము.

దశరథ మహారాజుకు కూతురుందనుకున్నప్పుడు (ముని ఋష్యశృంగుని సతి శాంత కౌసల్య, దశరథుల కూతురని, రోమపాదునికి దత్తత ఇచ్చాడని చదివాను), ఆ అమ్మాయిని ఏ విధంగా పిలువవచ్చు. దాశరథి పదం స్త్రీలకు కూడా వర్తిస్తుందా. (నా మిత్రులు శ్రీ రవీంద్రనాథ్ గారు సంస్కృతంలో స్త్రీ ప్రత్యయాల గురించి వివరణ ఇచ్చారు. వారికి కృతజ్ఞతలు. వారి ద్వారానే వ్యావహారిక అర్థం, గ్రాంధిక అర్థం గురించి తెలుసుకున్నాను).

జనకమహారాజు కూతురు సీతమ్మతల్లిని మనం జానకి అని సంబోధిస్తాము. ఈ తర్కమాధారంగా

befitting his role. It is entirely inconceivable that Lord Srikrishna could entice Karna with the "6th husband" dangle. His role in Udyogaparvam as representative of Pandavas, even though it is a failed mission, is one of the best depictions by the sage.

That is the reason why so many different interpretations were doled out to explain away the "**षष्टे**". Without going into discussion as to which interpretation can be accepted, I wish re-write the second line in the following way:.

च तथा काले षष्टे त्वां द्रौपद्युपगमिष्यति ।।

I venture to add my own interpretation.

Let me confess right at the beginning. I am not a scholar nor do I proclaim to have read and understood our great epics, Itihasas or Puranas.

I also know that Sanskrit is the most advanced language in days of yore and even now in this computer age. The greatness of the language is its brevity, syntax and the elaborate meanings embedded in the briefest of the words.

We all know that "Dasarathi" refers to Sri Rama. "*Son of Dasaratha*" is how the word "Dasarathi" is described.

Now Dasaratha has four sons. Besides Sri Rama, we have Bharata, Lakshmana and Satrugna. I have been curious to know whether the word "Dasarathi" can also be used to refer to the other three sons of Dasaratha. From the description of the word, I feel we can use the word to refer to all the sons of Dasaratha.

దాశరథి అంటే దశరథుని కూతురని కూడా చెప్పుకోవచ్చుకదా. అలాగే జానకి అంటే (జనక మహారాజుకు కొడుకులుంటే) జనకుని కుమారుడని కూడా అనవచ్చు కదా.

ఇంకొంచెం ముందుకెళ్తే, ద్రుపద మహారాజు కొడుకు పేరు దృష్టద్యుమ్నుడు, కూతరి పేరు కృష్ణ. తరతరాలుగా వ్యావహారికంగా, ద్రుపదుని కూతురు కృష్ణను ద్రౌపది గానే చెప్పుకుంటూ వస్తున్నాము. మహర్షి వ్యాసులవారి మహాభారతం చదివినప్పుడు కూడా ఇలాగే అర్థం చెప్పుకుంటూ వస్తున్నాము.

ఇప్పుడు దాశరథి, జానకి వదాలగురించి పైన ఉదహరించినట్లుగా, ద్రౌపది పదం కేవలం ద్రుపదుని కూతురికే కాక, కొడుకు దృష్టద్యుమ్నుడికి కూడా వర్తిస్తుందా అని ప్రశ్నించవచ్చు. సంస్కృత భాష పరిపక్వత, పరిణితులను దృష్టిలో పెట్టుకుని చూస్తే వర్తిస్తుందని నా అభిప్రాయం.

పైవివరణలను దృష్టిలో పెట్టుకుని ఇంకోసారి సంస్కృత శ్లోకం రెండో పాదాన్ని చర్చిస్తాము.

राजन्या राजकन्याश्चाप्यानयन्त्वभिषेचनम् ।
षष्टे च त्वां तथा काले द्रौपद्युपगमिष्यति ।।

(రాజన్యా రాజకన్యాశ్చాప్యానయంత్వభిషేచనమ్
షష్టే చ త్వాం తథా కాలే ద్రౌపద్యుపగమిష్యతి)

పై శ్లోకం రెండో పాదం, నేనివ్వబోయే వివరానికణుగుణంగా తిరిగి వ్రాసుకున్నాను.

च तथा काले षष्टे त्वां द्रौपद्युपगमिष्यति ।।

చ తథా కాలే షష్టే త్వాం ద్రౌపద్యుపగమిష్యతి

మరియు (రాజుల, రాజకుమార్తెల గౌరవాభినందనం తరువాత), ఆ సమయంలో (పట్టాభిషేక సమారోహ సంరంభంలో), ఆరుగురితో (పంచ పాండవులు, కృష్ణ), దృష్టద్యుమ్నుడు (ద్రౌపది) నీ దగ్గరికొస్తాడు.

షష్టే పదాన్ని నేను సంఖ్యా విశేషంగా కాక, తృతీయా విభక్తిలో నామవాచక సంఖ్యా పదంగా తీసుకున్నాను. త్వాం పదాన్ని ద్వితీయా విభక్తిగా తీసుకున్నాను.

Perhaps since time immemorial the word has been used to address Sri Rama, the word “Dasarathi” is taken for granted to mean only Sri Rama.

Now if Dasaratha were to have a daughter, by what generic name she could have been referred to? Can the word “Dasarathi” also be used to refer to female offspring of Dasartha? (There is one reference to Santa, the adopted daughter of King Romapada as having born to King Dasaratha and Queen Kausalya)

King Janaka's daughter Sita is also called Janaki meaning Janaka's daughter. By this logic of “Janaki”, we may say that perhaps “Dasarathi” may also be used to refer to daughter of Dasaratha. Or “Janaki” may be used to address son of Janaka if he were to have one.

Now let us extend this argument a little further. Kind Drupada has a son and a daughter. Drustadyumna and Krishna are their names. Krishna is also called “droupadi” meaning daughter of Drupada.

Now my question is whether I can refer Drushtadyumna also as “droupadi”?

Notwithstanding the generic usage since time immemorial, I venture to put forth that, keeping in mind the brevity of Sanskrit language, and taking into consideration of the stree pratyayas (and absence of them), these are generic words and may also be used for both the siblings (daughters and sons).

I seek the indulgence of the readers to present the following interpretation to the sloka:

దృష్టద్యుమ్నుడు పాండవులకు కాబోయే సర్వ సైన్యాధిపతి. రాజ పట్టాభిషేకం, ఇతర ముఖ్య సమారోహాలలో సైన్యాధిపతులు అతి ముఖ్య అతిథులను సభా సమక్షానికి ప్రవేశ పెట్టడం ఆనవాయితి. ఈ సంప్రదాయం ఇప్పుడుకూడా కొనసాగుతూ ఉంది.

నామట్టుకూ నాకు, కృష్ణ (ద్రౌపది) మహాభారతంలో ఎంతో ఉత్కృష్టమైన పాత్ర. వ్యాసులవారు ఎంతో ఉదాత్తంగా, మనోహరంగా, గంభీరంగా చిత్రించారు. అలాంటి స్త్రీ, కురు సామ్రాజ్యానికి కాబోయే పట్టపురాణి, ఒక్కతే, తనంత తానుగా, కర్ణుణ్ణి ఆరవ భర్తగా స్వీకరిస్తుందన్న లేక పట్టాభిషేక ముహూర్తానికి కర్ణుని చేరవస్తుందన్న ఘటన ఊహించరానిది.

కర్ణునితో సంభాషిస్తున్నప్పుడు శ్రీకృష్ణుడు ముందుగానే పాండవుల ప్రసక్తి తీసుకొచ్చాడని, పాండవులను కృష్ణతో పాటూ దృష్టద్యుమ్నుడు మరలా తీసుకొస్తాడనటం పునరుక్తి దోషంగా కొందరు వ్యాఖ్యానించవచ్చు. కర్ణుని జన్మరహస్యం తెలిసిన తరువాత ఏంజరుగుతుందో శ్రీకృష్ణుడు మొదటగా తెలియచేస్తాడు.

पादौ तव ग्रहीष्यंति भ्रातरः पञ्च पांडवाः
द्रौपदेयास्तदा पञ्च सौभद्रश्वापराजितः
राजानो राजपुत्राश्च पांडवार्थे समागताः
पादौ तव ग्रहीष्यंति सर्वे चान्धकवृष्णायः
పాదౌ తవ గ్రహీష్యంతి భ్రాతరః పఞ్చ పాండవాః
ద్రౌపదేయాస్తదా పఞ్చ సౌభద్రశ్వాపరాజితః
రాజానో రాజపుత్రాశ్చ పాండవార్థే సమాగతాః
పాదౌ తవ గ్రహీష్యంతి సర్వే చాంధకవృష్ణాయః

ఓ కర్ణా నీవు కౌంతేయుడవని, యుధిష్టిరాగ్రజుడవని తెలియగానే, పాండవులైదుగురు, కృష్ణ (ద్రౌపది) కుమారులు, సౌభద్రుడు (అభిమన్యుడు) నీ పాదాలకు నమస్కరిస్తారు. పాండవులకు సహాయంగా విచ్చేసిన రాజులు, మహారాజులు కూడా నీ పాదాశ్రయులౌతారు.

పట్టాభిషేక సమయంలో ఏంజరుగుతుందో తరువాత శ్లోకాలలో కర్ణునికి శ్రీకృష్ణుడు తెలియచేస్తాడని

"*And at that time (coronation ceremony function), with all the six (5 Pandavas and Krishna, their spouse), Drustadymna (Droupadi) will reach you*". I treated "**षष्ठे**" as a cardinal number in dative case (Tritiya vibhakti) and "**त्वा**" in accusative case (Dwitiya vibhakti).

Drustadyumna is expected to be the Commander-in-Chief of Pandavas. It is entirely in the fitness of the occasion that he should be bringing the dignitaries to the coronation ceremony. It is the tradition that the commander-in-chief ushers the dignitaries during the coronation of kings and emperors. For me, the very thought of Droupadi, the most dignified character of Mahabharata and an about-to-become queen, reaching Karna all alone on her own for his coronation during the sixth period or to have him as her sixth husband, is inconceivable.

One may point out that Srikrishna already refers to Pandavas in earlier slokas during his conversation with Karna. It is thus superfluous to bring in them again. My justification is that initially Srikrishna tells Karna what would happen in the event his birth is known to all.

पादौ तव ग्रहीष्यंति भ्रातरः पञ्च पांडवाः
द्रौपदेयास्तदा पञ्च सौभद्रश्वापराजितः
राजानो राजपुत्राश्च पांडवार्थे समागताः
पादौ तव ग्रहीष्यंति सर्वे चान्धकवृष्णायः

"*O sire, let the Pandavas know thee as a son of Kunti born before Yudhishthira. The brothers, the five Pandavas, the son of droupadi, and the invincible son of Subhadra. will all embrace thy feet. All the kings and princes, again, that have been assembled for the Pandava-cause, and all the Andhakas and Vrishnis, will also embrace thy feet.*"

నా సమర్థన. శ్రీకృష్ణ-కర్ణ సంభాషణ జరుగుతున్నప్పుడు ఇంకా దృష్టద్యుమ్నుడు పాండవుల సర్వ సైన్యాధిపతి కాదుకదా, అలాంటప్పుడు శ్రీకృష్ణుడెలా ఊహించగలడనే ప్రశ్న రావచ్చు. చదువరులే దీనికి సమాధానం ఊహించుకోగలరు. శ్రీకృష్ణుడు భగవంతుడు. మహాభారత శ్లోకానికి మిడిమిడి జ్ఞానంతో నా వివరణ ఇవ్వటం ఒక రకంగా దుస్సాహసం కావచ్చు. సహృదయంతో మన్నించ ప్రార్థన.		The subsequent slokas describe the coronation function and what is expected during such function. Another query that could be raised is how could Srikrishna foresee that Drustadymna is the commander-in-chief? But I am sure the discerning readers can easily find answer to this.